# ఈ రోజు మంచి రోజు

● రాజశ్రీ మోర్తల ●

**ఎన్నో రోజుల నుండి కాదు కాదు కొన్ని సంవత్సరాల నుండి కలలు కంటూ క్షణమొక యుగంగా ఎదురు తెన్నులు చూశాను ఈ రోజు కోసం.**

ఈ స్కూల్ వాతావరణానికి, రూల్స్ అండ్‌రెగ్యులేషన్స్‌కి అందనంత దూరంగా పారి పోవాలని కలలు కన్నాను.

క్రమశిక్షణ పేరుతో అడుగడుక్కీ దండించే వాళ్ళంటే నాకసహ్యం. ప్రతిరోజూ అదే బ్లూ స్కర్ట్, వైట్ షర్ట్ వేసుకునీ వేసుకునీ ఆ రంగు అంటేనే ఎలర్జీ పెరిగిపోతున్నది నాకు రోజు రోజుకీ. అయినప్పటికీ పేద- గొప్ప తారతమ్యాలు పసిపిల్లల మనస్సులలో నాటుకో కూడదన్న సదుద్దేశంతోనే యూనిఫాంని పెద్దలు ఏర్పాటు చేశారని తెలుసుకుని, ఆ సిద్ధాంతాన్ని నమ్మి గౌరవిస్తూనే ఉన్నాను గత పన్నెండు సంవత్సరాలుగా...

కానీ పూలు, గాజులు, గొలుసులు, గజ్జెలు లాంటివి కూడా అలంకరించుకోకూడదన్న పద్ధతిని ఎవరు ప్రవేశపెట్టారో గాని మా టీచర్స్ వాటిని తూ.చ. తప్పకుండా అమలు పరుస్తారు. ఎవరైనా పొరపాటున అందులో ఏ ఒక్కటి అలంకరించుకొచ్చినా పనిష్మెంట్ మాత్రం చాలా సివియర్‌గా ఉంటుంది.

ఆడవాళ్ళకు అలంకరణలకు గల అవినా భావ సంబంధం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా? అందులోనూ టీన్‌ఏజ్‌లో ఉన్న మాకు మరీనూ... ఈ ఏజ్‌లో ఉన్న మమ్మల్ని అలా బాధ పెట్టడం మాత్రం అమానుషం అని పిస్తుంటుంది నా మటుకు నాకు.

అందుకే జైలులాంటి ఈ వాతావరణం నుండి ఎప్పుడెప్పుడు బయట పడదామా అని నాతోపాటు నా స్నేహితులంతా ఉవ్విళూరుతూ ఉండేవారు.

✤ ✤ ✤ ✤

మేమందరమూ ఎన్నో ఆశలు పెంచుకుని ఎదురు చూసిన ఆ మంచిరోజు రానే వచ్చింది. అదే నా కాలేజీ జీవితంలోని తొలిరోజు. మా క్లాస్ రూమ్ ఒక నందనవనంలా, అమ్మాయిలతో నిండుగా కళకళలాడుతున్న బెంచీలు సీతాకోకచిలుకలు వాలినందువల్ల తమ ఉనికిని కోల్పోయిన పుష్పాల్లా అగుపించాయి నా కళ్ళకు.

ఈ రోజంతా సరదాగా కబుర్లతో, జోక్స్‌తో స్వపరిచయాలతో గడిచిపోయింది. లెక్చరర్స్ కూడా మాలో ఒకరిగా కలిసిపోయి కబుర్లు చెప్పారు.

మొదటి రోజు కాబట్టి మధ్యాహ్నానికే బయటపడి బస్టాప్‌కి చేరుకున్నాము.

ఉన్నట్టుండి అకస్మాత్తుగా మొదలైంది బాధ. ఇప్పటిదాకా బాగానే ఉన్నాను. ఏమిటబ్బా ఇది...? అబ్బ... ఏమిటివి...? ఏమిటివి...? ఇలా గ్రుచ్చుకుంటున్నాయి. గ్రుచ్చుకుంటున్నాయా...? తడుముతున్నాయా...? క్రొత్త చెప్పులకు మల్లే క్రొత్త బట్టలు కానీ కరుస్తాయా ఏమిటి...? అహా... బట్టలు కాదు... బట్టలయితే ప్రొద్దున్నే కరిచేవిగా...? మరి ఏమిటబ్బా...?

లోనికి దూసుకెళుతున్నట్టున్నాయి... సూర్య రశ్మిలోని అల్ట్రా వైలెట్ రేస్ కావు కాదా...? అయి ఉండవు. అవే అయితే ఇంతకు మునుపు ఎండ తీవ్రతకు గురైనపుడు కూడా ఇటువంటి ఇబ్బందికరమైన ఫీలింగ్ కలిగి ఉండాల్సింది...

అవును. దీనికి కారణం అవికావు. సూర్య కాంతికి మనిషి తరచుగా గురయినట్లయితే అందులో ఉండే అల్ట్రావైలెట్ రేస్ వల్ల చర్మ వ్యాధులు రావచ్చుని. కొందరికి స్కిన్ కాన్సర్ కూడా వచ్చే అవకాశాలున్నాయని ఎదో ఆర్టికల్‌లో చదివిన గుర్తు. కాని అదంతా మెల్ల మెల్లగా సంవత్సరాల తరబడి జరిగే ప్రాసెస్ కాదా? ఇలా ఇంత అకస్మాత్తుగా ఎక్కడో గ్రుచ్చినట్టు మెల్లమెల్లగా ఒళ్ళంతా గుండు సూదులతో గ్రుచ్చుతున్నట్లు ఎడతెరిపి లేకుండా సాగుతోంది కదా ఈ దారుణం.

సమయం గడుస్తున్న కొద్దీ బాధ ఎక్కువవ సాగింది. ఓ సూదిని బలంగా శరీరంలో నాటి,

◆ ◆ ◆

**ఇది తప్పకుండా ఆడవాళ్ళకే చుట్టుకునే కొత్తరకం జబ్బు**


◆ ◆ ◆

మొరటుగా బైటికి లాగి, ఆ బాధ నుండి తేరుకునేలోపే మళ్ళీ అదే చోట రాక్షసంగా సూదుల్ని నాటుతున్నట్లుగా...

◆◆◆

**ఎన్నో ఆశలు పెంచుకుని ఎదురు చూసిన ఆ మంచిరోజు రానే వచ్చింది**

◆◆◆



అహ కాదు కాదు సూదయితే కేవలం నొప్పి మాత్రమే ఉంటుంది. కాని శరీరానికి కలిగే నొప్పికన్నా హృదయాన్ని మెలి పెడుతూ, ముక్కలు ముక్కలుగా చేస్తున్న బాధ అధికమనిపిస్తున్నది. ఇంత వరాకాలంలో కూడా ఒళ్ళంతా చెమటలు. గుండె జబ్బేమన్నా, లేక చేతబడా... ఒకవేళ వాతావరణ కాలుష్యం వల్ల వచ్చే క్రొత్త రకమైన జబ్బేమన్నా కాదు కదా...?

చీర క్రొంగు భుజం నిండా తీసుకుని కప్పుకున్నాను. ఒక్క నిముషం రిలీఫ్ అనిపించినా మళ్ళీ మామూలే.

ఈ బాధ ఎలా తగ్గుతుంది? దీనికి ట్రీట్‌మెంట్ ఏమిటి? దీని భారి నుండి తప్పించుకునేదెలా...? వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. దరిదాపులో ఆటో కానీ, రిక్షాకాని కనిపించడం లేదు.

అసలు నా ఒంటి నిండా బట్టలు ఉన్నాయి కదా? మరి లేవేమొనన్న భ్రాంతితో ఇలా తడుముతున్నానెందుకు పిచ్చిదానిలా? ఒంటిపై చర్మాన్ని ఫీకెయ్యాలన్నంత బాధ.



## అంబేద్కర్‌గా 'శ్రీరామ్ లాగు'

స్వర్గీయ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భార్య శ్రీమతి మాయిసాహెబ్ అంబేద్కర్ జీవిత ఆధారంగా యన్.యఫ్.డి.సి ఆరు కోట్లు ఖర్చుతో నిర్మిస్తున్న చిత్రంలో అంబేద్కర్ పాత్రను మరాఠీ, హిందీ నటుడు, డా.శ్రీరామ్‌లాగు పోషించాలని కోరుకుంటోంది ఆయనలో అంబేద్కర్ పోలికలు కనిపిస్తాయట!

ఏమిటో ఈ వింతైన, విచిత్రమైన, గమ్మత్తయిన, బాధాకరమైన ఫీలింగ్. నేను మయసభలో కానీ లేను కదా?

దుర్యోధన సార్వభౌముడు జలాశయాన్ని చూసి అద్దమనుకుని, అద్దాన్ని చూసి జలాశయమని భావించినట్లు నేను ఎద్దైన భ్రమకు లోను కావడం లేదు కదా? కొంపదీసి ఎవరైనా హిప్నటైజ్ లాటిది... లేకనాకే హిస్టీరియా... నో... నో... అలా ఎన్నటికీ కాకూడదు.

ఆటో అన్నా దొరికితే బాగుండు. ఆఘమేఘాల మీద ఇంటికెళ్ళి తలుపులన్నీ మూసేసుకుని...

అగ్ని పరీక్షకు గురయిన సీతను కాపాడిన భూదేవి నాతల్లయినా ఎంత బాగుండేది ఈ క్షణాన్నే ఈ విషమ పరిస్థితి నుండి నన్ను తప్పించేది.

కనీసం ఫ్రెండ్‌కన్నా చెబుదాం అనుకుంటుండగా అదే ఒక్కసారిగా ఆశ్చర్యంతో పాటు భయం కూడా కలుగసాగింది. ఇదెలా సాధ్యం... అకారణంగా ఇద్దరికీ ఒకే ఫీలింగ్... ఒకే అనుభవం.

వైద్యశాస్త్రానికి తెలియని ఏదైనా కొత్తరకం జబ్బు తమని కబళించబోతోందా?

◆ ◆ ◆

నేను ఇంతవరకు గమనించలేదుగానీ అందరి పరిస్థితి మాలాగే ఉన్నట్టుంది. మెల్లగా ఒక్కరొక్కరుగా బయటపడసాగారు. ఇంచుమించుగా అందరూ నాలాగె...

అయినా తొందరపడకూడదని మా ప్రక్కనే ఉన్న యాభై ఏళ్ళ వ్యక్తిని అడిగాను. అతనోసారి మా వైపు మేమంతా పిచ్చి వాళ్ళమైనట్టు చూసి తనకి అలాంటిదేమీలేదని పళ్ళికిలించాడు. మళ్ళీ బాధ ఎక్కువవసాగింది. నా అనుమానం రూఢీ అయింది. ఇది తప్పకుండా ఆడవాళ్ళకే చుట్టుకునే కొత్తరకం జబ్బు. దీనికి మందు ఉందో లేదో? దీని పర్యవసానం ఎలా ఉంటుంది? ఎయిడ్స్ ఘోరమా?

ఇంతలో బస్సు వచ్చింది. అందరం ఎక్కుపెట్టి విడిచిన బాణాల్లా బస్ ఎక్కేశాం. ఆశ్చర్యం... బాధ మాయమైంది. తృప్తిగా నిట్టూర్చబోతూ ఆగిపోయాను. అకస్మాత్తుగా మళ్ళీ బాధ మొదలైంది. ప్రతి అవయవం నలిగిపోతున్నట్టు. నరకం అంటే ఇదే కాబోలు. ఏమిటి నేను చేసిన పాపం. నా తోటి వాళ్ళకీ ఇలాగే ఉందని తెలిసి, కొంత ఊరట కలిగింది. నేను ఒంటరిని కాను అని.

పళ్ళ బిగువున నా ప్రక్కనే బురఖా ధరించి నిలబడిన ఓ యువతిని అడిగాను. ఆమె ముఖాన బొట్టు ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.

ఆమె ఫక్కున నవ్వి, కోపంగా చూస్తున్న నాకు సారీ చెప్పి, మీరు ఇప్పుడు చెప్పినదంతా నాకూ అనుభవమే. అయితే దీనికి మీరు ఆందోళన పడాల్సిన పనిలేదు, అంది తాపీగా.

నాకు కాస్త మనసు స్థిమితపడింది. మరైతే ఏమిటీ జబ్బు పేరు? ఏ మందులు వాడాలి అంటూ ఆత్రంగా అడిగాను.

ఈ జబ్బుకి ప్రత్యేకించి పేరేమీ లేదు. ఇది ఆడవాళ్ళకే పరిమితం. ప్రపంచం అంతటా ఉంది. మనదేశంలో దీనికి విరుగుడు కనిపెట్టిన మహానుభావులు ముసల్మాన్ మొగుళ్ళు. వారిని ప్రతిరోజూ మనం చేతులెత్తి నమస్కరించాలి. ఎంతయినా వారు కూడా మగవారే కాబట్టి వారికి స్వానుభవమే కదా? ఆడవాళ్ళకు ఏయే భాగాల్లో సూదులు గ్రుచ్చుకుంటాయో, ఆ భాగాలు కనిపించకుండా చేస్తే సరి తిక్క కుదురుద్ది అని కేవలం వారి వారి పెళ్ళాలను మాత్రమే ఈ విచిత్ర, విపరీత పరిస్థితుల భారిన పడకుండా కాపాడటానికి తల నుండి పాదాల దాగా 'బురఖా' అనే నల్లని ముసుగులో ఏ వంపులూ కనిపించకుండా కప్పేశారు.

నేను హిందూ స్త్రీనయి ఉండి కూడా మన సాంప్రదాయాన్ని ఉల్లంఘించాను. ఇక ఏమి చేస్తారో మీ ఇష్టం అంటూ తనేదో చెబుతూ ఉన్నా నాకేమీ వినిపించడం లేదు.

కాలేజీ, గురించి నేను కన్నకలలు, రంగురంగుల రకరకల డ్రెస్సులు, పూలు, గాజులు, గజ్జెలు ఇవన్నీ ఇవన్నీ ఎలా కనిపిస్తాయి. దీనికన్నా స్కూల్ డ్రెస్సే బెటరేమో. నేను ఎన్నో సంవత్సరాలుగా కలలుగన్న మంచిరోజయిన ఈ రోజు "ఈ రోజు ఒక మంచి రోజా...?"

●

ఉన్నట్టుండి అకస్మాత్తుగా మొదలైంది బాధ.

◆ ◆ ◆